విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 06, జూన్ - 2024 4 పేజీలు

ప్రజాతీర్పును గౌరవిస్తున్నాం :ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తున్నట్లు వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం గడిచిన ఐదు సంవత్స రాలలో ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో అన్ని విధాల మేలు చేసిందన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకు 4లక్షల 86 వేల ఉద్యోగాలు కల్పించారు.రాష్ట్రంలో కొత్త మెడికల్ కళాశాలలు, కొత్తపోర్టులు, గ్రామ వార్డు సచివాలయాలు, ఆర్ బి కే లు, విలేజ్ హెల్త్ క్లినిక్లు,అర్బన్ ప్రైమరీ హెల్త్ క్లినిక్లు,ఇలాఅనేక సంస్క రణలతో వైసిపి ప్రభుత్వం ప్రజలకు సేవలు అందించింది.అయినప్పటికీ ప్రజలు ఈ ఎన్నికల్లో మార్పు కోరుకొని రాబోయే ఐదేళ్లు తెలుగుదేశం పార్టీకి అధికారమిచ్చారు.40 శాతం మంది ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పార్టీకి అండగా నిలిచారు.. వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే ఐదేళ్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగాఉంటూప్రజలకు ఎలాంటి సమస్యవచ్చినా ముందుండి పోరాడు తుందని తెలిపారు.తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేసి ప్రజలకు అండగా నిలబడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలకు,ప్రజలకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సేవలు అందిస్తుందని తెలిపారు.

నా గెలుపు ప్రజాసేవకే అంకితం

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వక్కాణింపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రజలు తిరిగి నాకు వారికి సేవ చేసుకునే అవకాశాన్ని మూడవసారి అందించారంటే వారి హృదయాలలో చిరస్థాయిగా నేను నిలిచిపోవడం అనేది నా అదృష్టంగా భావిస్తున్నాను అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే తల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరుసగామూడవసారి రూరల్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాపైనా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా సోషల్ మీడియాలో ఒక రకాల పోస్టింగులు పెట్టారన్నారు. ప్రజలే చెప్పుతో కొట్టినట్టు వారికి సమాధానం చెప్పి నన్ను భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ఒకే నియోజకవర్గంలో నుంచి వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేలుగా జిల్లాలో ముగ్గురు ఎన్నికయ్యారు. వారిలో నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, కలికియానాదిరెడ్డిలు ఉండగామూడో వ్యక్తిగా నాకు. ఆ ఘనత దక్కిందన్నారు. మూడో సారి ఎన్నికలలో నా ప్రత్యర్థిఆదాలఏదో చేస్తారని అందరూ మాట్లాడారువారి ప్రయత్నాలు ఏమయ్యాయి. ఎన్నికలలో రాజకీయ విలువలుపాటించకుండా నావ్యక్తిత్వాన్ని హననంచేసే ప్రయత్నం చేశారు. వ్యక్తిత్వాలు బలహీనతల గురించి నేను మాట్లాడి ఉంటే. ఆదాల తల ఎక్కడ పెట్టుకునేవాడో

2

నెరవేరిన "సోమిరెడ్డి" 20 ఏళ్ల నిరీక్షణ

ఓడినా, గెలిచిన సర్వేపల్లి అభివృద్ధే ధ్యేయం



విశాలాంధ్ర -ముత్తుకూరు: గత 20 ఏళ్ల నుండి నాలుగు పర్యాయాలు సర్వేపల్లి నియోజకవర్గంలో వరుస ఓటమి పాలైన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఏనాడు విడిచిపెట్టి మరో నియోజకవర్గానికి వెళ్లడం గాని, పార్టీ మార్చడం గాని చేయలేదు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం చెప్పిన ప్రతి పదవికె, పోటీ చేయడం అక్కడ ఓడిపోయిన బాధపడకుండా ఉంటూ వచ్చాడు. 1994, 1999 వరుస ఎన్నికల్లో గెలుపొందిన సోమిరెడ్డి అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చేతిలో వరుసగా ఓటమి పాలయ్యారు. అలాగే 2014, 2019 ఎన్నికల్లో వరుసగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డి చేతిలో వరుసగా ఓటమి పాలయ్యారు. అలాగే ఉప ఎన్నికలు జరిగిన కోవూరు అసెంబ్లీ స్థానానికి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై పోటీ చేసి కూడా ఓటమి ఫాలయ్యారు. అయినా సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల సమస్యపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నాడు.2014 ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి రాష్ట్రం మంత్రివర్గంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసేలా చేశాడు. అలాగే పార్టీ రాష్ట్రంలో ఓడిన గెలిచిన జిల్లాగా స్థాయిలో ప్రజల పక్షాన ప్రభుత్వాలు చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తూనే వచ్చాడు. సర్వేపల్లి నియోజకవర్గంలో పవర్ ప్రాజెక్టుల టవర్లకు పరిహారం రైతులకు లక్ష 50 వేల రూపాయలు ఇస్తుంటే, రైతులకు అన్యాయం చేయడం పెద్ద ఎత్తున రైతులలో చేతను తెచ్చి వారి పక్షాన పోరాటం చేశాడు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పోరాటాలకు తట్టుకోలేని ట్రాన్స్కో రైతులకు తమ భూముల్లో ఒక టవర్ వేస్తే మూడు లక్షల 60,000 వేల రూపాయల వంతెన పరిహారం ఇప్పించాడు . అలాగే కృష్ణపట్నం పోర్టు కంటైనర్ తెరినల్ తరలిపోకుండా ఆపాలని ఆయన ఉద్యోగుల పక్షాన చేరి కోర్టుపై ఆందోళన చేయడం జరిగింది. కంటైనర్ తిరునల్ తరలిపోతే తాను ముందుండి పోరాటం చేస్తానన్న మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కంటైనర్ టెర్మినల్ తరలిపోయిన ఎలాంటి ఆందోళన చేయకుండా ఉండడం విశేషం. అలాగే పొదలకూరు మండలంలో క్వాట్స్ క్వారీలను గోవర్ధన్ రెడ్డి తవ్వించి సొమ్ము చేసుకుంటున్నాడంటూ దీనికి మైనింగ్ పర్మిషన్ లేదంటూ ఆ ప్రాంత వాసులు పక్షాన రెండు రోజులు అక్కడే దీక్ష చేయడం జరిగింది. అలాగే ప్రభగిరిపట్నం

2

కాకాణి తొలి ఓటమి.. జీర్ణించుకోలేకపోతున్న కేడర్

విశాలాంధ్ర -మనుబోలు: రాజకీయాల్లో కాకాని తొలి ఓటమి జీర్ణించుకోలేకపోతున్న కేడర్ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి రాజకీయాల్లోకి ప్రవేశించాక 2024 సార్వత్రిక ఎన్ని కల్లో తొలి ఓటమిని చవి చూశారు ముందుగా ఆయన జడ్పి టిసిగా గెలిచి జడ్పీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టారు అనంతరం సర్వేపల్లి లో 2014 2019లో సోమిరెడ్డి పై రెండుసార్లు విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మూడోసారి సోమి రెడ్డి చేతిలో ఘోర ఓటమి చవిచూడాల్సి వచ్చింది దీంతో ఆయన రాజకీయాల్లో తొలి ఓటమి పాలయ్యారని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు 175 నియోజకవర్గాల్లో ఎక్కడ లేని అభివృద్ధి సర్వేపల్లి లో చేసి సంవత్సరానికి 365 రోజులు నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించిన ఆయనకు సర్వేపల్లి లో ఓటమి తప్పలేదు సోమిరెడ్డి స్థానికేతరుడు అల్లిపురం రెడ్డి అని ప్రచారంలో కాకాని చెప్పిన లాజిక్కు మాటలు ప్రజలు తిరస్క రించారు. అదేవిధంగా ప్రచారంలో చంద్రబాబు కాకానిపై పోరాటం చేసి సోమిరెడ్డి బక్క చిక్కాడని అదేవిధంగా అదే ప్రచారంలో సోమిరెడ్డి తనకు గొంతులో ప్రాణం తప్ప ఏమి లేదని ఈసారి గెలవకుంటే తల ఎత్తుకొని తిరగలేనని చెప్పి న మాటలను ప్రజలు నమ్మారు కాబట్టి 16 వేల మెజార్టీతో సోమిరెడ్డిని గెలిపించారు సొంత పొదలకూరు మండలం రెండు పర్యాయాలు కాకాని గోవర్ధన్ రెడ్డికి పెద్ద ఎత్తున మెజారిటీతో అండగా నిలిచింది 2024 ఎన్నికల్లో పొదలకూరు మండలంలో మెజార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోవడంతో సోమిరెడ్డి గెలుపు సునాయాసంగా మారింది ఏది ఏమైనా ఎన్నడూ ఓటమి లేని నేతగా చెప్పుకునే కాకాని గోవర్ధన్ రెడ్డి కు రాజకీయాల్లో తొలి ఓటమి ఖాయమైంది పార్టీ క్యాడర్ ఓటమిని జీర్ణించుకోలేనిదిగా చెప్పుకోవచ్చు అదేవిధంగా గెలుపోవటములుగా భావించి రాబోయే ఐదు సంవత్సరాలలో పార్టీ లీడర్ అంతా ప్రజా సమస్యలపై పోరాడి ఉంచుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

మూడు దశాబ్దాల తరువాత నెల్లూరు సిటీలో ఎగిరిన టీడీపీ జెండా.!

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగర నియోజకవర్గంలో మూడు దశాబ్దాలు అంటే 30 సంవత్సరాల చరిత్రను డాక్టర్ పొంగూరు నారాయణ తిరగరాశారు. ప్రజాధరణతో కనీవినీ ఎగురని రీతిలో 72,489 ఓట్ల ఆధిక్యతతో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ జెండా రెపరెపలాడింది. డాక్టర్ పొంగూరు నారాయణ భారీ విజయం సొంతం చేసుకున్నారు. ప్రజలంతా నారాయణ అభివృద్ధి మంత్రం వైపే మొగ్గుచూపారు. దానికి తోడు టీడీపీ జనసేన, బీజేపీ శ్రేణుల సంపూర్ణ మద్దతు కలిసి వచ్చింది. ఇదిలాఉంటే వైసీపీలో నెలకొన్న అసమ్మతి కూడా డాక్టర్ పొంగూరు నారాయణకు ప్లస్ పాయింట్ అయింది. దీంతో విజయం వచ్చి నారాయణ చెంత చేరింది. దాదాపు మూడు దశాబ్దాల అనంతరం నెల్లూరు సిటీలో టీడీపీ జెండా రెపరెపలాడింది. ఫలితంగా నెల్లూరు సిటీ ఇక అభివృద్ధి మయమేనని ఇటు పార్టీల శ్రేణులు, ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
ఆనందోత్సవాల్లో కూటమి శ్రేణులు 2024 సార్వత్రిక ఎన్నికల్లోమాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ 72,489 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడంతో కూటమి శ్రేణులు సంబరాలు చేశారు. తన ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి షేక్ ఖలీల్ అహ్మద్ పై..పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు నుంచి ప్రతీ రౌండ్‌లోనూ నారాయణ ముందంజలో ఉన్నారు. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో గెలుపొంది.ఎమ్మెల్యేగా శాసన సభలో ఆయన అడుగు పెట్టను న్నారు. ప్రధానంగా ఈ విజయానికి 2014 నుంచి 2019 వరకు ఆయన చేసిన అభివృద్ధే కారణమని సంతోషం వ్యక్తం చేశారు. నారాయణ విజయకేతనంతో. అటు కుటుంబ సభ్యులు..ఇటు టీడీపీ శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు చేసుకున్నారు. టీడీపీ కార్యాలయాలు, నారాయణ క్యాంప్ కార్యాలయంలో టీడీపీ నేతలు, మహిళలు నృత్యాలు చేస్తూతమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. నెల్లూరు జిల్లాలో కూటమి క్లీన్ స్వీప్ చేయడంతో.టీడీపీ నేతల ఆనందానికి అవదుల్లేవ్. ప్రజానమ్మకాన్నినిలబెట్టుకుంటా డాక్టర్ పొంగూరు నారాయణ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. ఫలితాల వెల్లడి అనంతరం డిక్లరేషన్ ఫారం అందుకున్న ఆయన కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కాలేజీ వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్ని కల్లో...72,489

2

పర్యావరణ పరిరక్షణకు నిరంతరంకృషి ..సీఈఓ జిజె రావు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అదాని కృష్ణపట్నం పోర్టులో పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జి జే రావు వెల్లడించారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ పురస్కరించుకొని అదాని కృష్ణపట్నం పోర్టు అడ్మిన్ బిల్డింగ్ నుంచి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పార్క్ వరకు ఉద్యోగులు ర్యాలీ చేసి పర్యావరణాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన అబ్దుల్ కలాం విగ్రహాన్ని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని నిరంతరం పర్యావరణ పరిరక్షించుకునే విధంగా ఆదానికి కృష్ణపట్నం పోర్టు కృషి చేస్తుందని ఆయన తెలిపారు మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలను చేపడుతుందన్నారు. రాబోవు రోజుల్లో పోర్టు పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వనాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు . పర్యావరణ పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ప్రతిభ చూపిన వారికి అవార్డులను ప్రధానం చేయడం జరిగింది పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పోర్టు ఉద్యోగులు 500 మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో అదాని కృష్ణపట్నం పోర్టు సి ఓ ఓ రాజన్ బాబు ,అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, ఈ హెచ్ ఎస్ హెడ్ వేణుగోపాల్ రెడ్డి. కార్పొరేట్ అఫైర్స్ హెడ్.జి వేణుగోపాల్ , మృత్యుంజయ్ రామ్,వివిధ విభాగాల హెచ్వోడీలు ఉద్యోగులు పాల్గొన్నారు.

నెరవేరిన " సోమిరెడ్డి" 20 ఏళ్ల నిరీక్షణ

(మొదటి పేజీ తరువాయి)

కొండలను తవ్వేస్తుంటే ఇది అన్యాయం అంటూ వెంటనే ఆపాలని ఆ ప్రాంత ప్రజల పక్షాన ఆయన పోరాటం చేయడం జరిగింది. అలాగే వెంకటాచలం మండలంలో మైనింగ్ పర్మిషన్ లేకుండానే గ్రావెల్ తవ్వకాలు జరుగుతుంటే తక్షణం వాటిని ఆపాలని ఆందోళన చేయడమే కాకుండా ఉన్నత అధికారులకు కూడా వారిపై చర్యలు తీసుకోవాలని సిఫారసు చేయడం జరిగింది. ఒకవైపు సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలను వారి సమస్యలపై పోరాటం చేస్తూనే, పార్టీ ఇచ్చే కార్యక్రమాలను నియోజకవర్గంలో చేస్తూ వచ్చారు. అలాగే జిల్లాలో పార్టీ కి అండగా ఉంటూ జిల్లాలో ఎక్కడ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని అధికార పార్టీ వల్ల ఇబ్బందులు పడితే అక్కడికి వెళ్లి పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటూ వారికి ధైర్యం చెప్పేవాడు. అధికారం ఉన్నా లేకపోయినా తాను సర్వేపల్లి ప్రజల వెంటే ఉంటానంటూ ఆయన నియోజక వర్గంలో కార్యకర్తలు లకు అండగా ఉంటూ వచ్చారు. అలాగే 24 లో జరిగిన ఎన్నికల్లో గడపగడపకు వెళ్లి తాను నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అయితే తనను అతి తక్కువ ఓట్లతో ప్రజలు ఓడిస్తున్నారని, ఎందుకో అర్థం కావడం లేదని ఆయన ఓటర్ల వద్ద మొర పెట్టుకున్నాడు. అలాగే టిక్కెట్టు ఇవ్వడంలో అధిష్టానం ఆలస్యం చేసిన టిక్కెట్ తనకే వస్తుందన్న ధైర్యంతో తన ప్రచారాన్ని టిక్కెట్ అధిష్టానం కచ్చితంగా ప్రకటించకపోయిన నిరంతరం నియోజకవర్గంలోని ప్రజల్లోకి వెళ్లి పార్టీ తీసుకున్న ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించాడు. టికెట్ కన్ఫామ్ అయ్యాక ఆయన ప్రచారాన్ని మరింత ఉద్ధృతం చేశాడు. తన కుటుంబ సభ్యులను కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోడలు శృతి రెడ్డి, కుమార్తె సింధు లతో కలిసి ఆయన ఎన్నికల ప్రచార నిర్వహించారు. అనారోగ్యం ఒకపక్క వెంటాడుతున్న ఓటర్ల వద్దకు వెళ్లి తనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చివరి అవకాశం ఇచ్చాడని ఈ ఒక్కసారి తనకు ఓటు వేసి గెలిపించాలని ఓట్లను పాదయపడ్డాడు. కుటుంబ సభ్యులు సైతం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిచేసిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల్లోకి చొచ్చుకుని వెళ్లారు. అధికార పార్టీ భయంతో ఓటర్లు ఆయన ప్రచారంలో అంతగా పాల్గొనక పోయిన ఎన్నికల్లో మాత్రం ఆయనకు ఓటు వేసి ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. దీంతో ఆయన కు సర్వేపల్లి నియోజకవర్గ లో 1 లక్ష, 03,278 ఓట్లు రాగా, మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి 86,990 ఓట్లు వచ్చాయి. 16,288 ఓట్ల ఆదిక్యంతో ఈనెల 4న జరిగిన ఫలితాల్లో ఆయన గెలుపొందారు. అయితే ఇప్పటివరకు రెండు పర్యాయాలు గెలిచి మూడు పర్యాయాలు మంత్రిగా ఆయన పనిచేసే ఉన్నారు. ఈ తెలుగుదేశం ప్రస్తుత ప్రభుత్వంలో కూడా ఆయనకు మంత్రి పదవి దక్కి అవకాశాలు ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.

కావలిని అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తాం

- ప్రశాంత వాతావరణం నెలకొల్పుతాను

- మెజారిటీ వచ్చినన్ని మొక్కలు నాటుతాను

- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, అభివృద్ధి చేసి చూపుతానని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు.. బుధవారం కావలి పట్టణం ముసునూరు లోని టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30,948 ఓట్లతో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన ఓటరు మహాశయులకు ధన్యవాదములు అని అన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన నన్ను కావలి ప్రజలు బ్రహ్మాండంగా ఆశీర్వదించరాని, ఇప్పటివరకు కావలి చరిత్రలో లేని భారీ మెజారిటీతో నన్ను గెలిపించారని, ఈ విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. కావలి లో వ్యవసాయ రంగం తో పాటు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తానని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తానని, శాంతి భద్రతలు కాపాడుతానని తెలిపారు. ముందుగా తుమ్మల పెంట రోడ్డు పనులు మొదలు పెడతామని, అమృత్ పథకం పనులు మొదలు పెట్టి కావలి పట్టణ ప్రజల దహార్తిని తీరుస్తానని తెలిపారు. లోకల్ మ్యానిఫెస్టో లో పొందుపరిచిన ప్రతి హామీని నెరవేరుస్తానని తెలిపారు. నాకు వచ్చిన మెజారిటీ 30,948 కాబట్టి అన్ని మొక్కలు నాటుతానని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎంతో మంది సోషల్ మీడియా వేదికగా అనుచిత పోస్టులు చేశారన్నారు. వారి ఆర్థిక ఇబ్బందుల బలహీనతను అడ్డు పెట్టుకొని ప్రతాప్ కుమార్ రెడ్డి వారి చేత పెట్టించడం జరిగిందన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన వారు ఇప్పటికైనా మారాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రతాప్ రెడ్డి కావలి నియోజకవర్గాన్ని అవినీతికి అడ్డాగా మార్చేసారని మండిపడ్డారు. జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు నా మొదటి లెటర్ ప్యాడ్ లో సంతకం చేయడం జరుగుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు తగు కృషి చేస్తానని తెలిపారు. టికెట్ ఇచ్చిన చంద్రబాబు కు, ప్రోత్సహించిన లోకేష్ బాబుకు, ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, మన్నవ రవిచంద్ర, పోట్లూరి శ్రీనివాసులు, పోతుగంటి అలేఖ్య, బాలగురు స్వామి, ఏగూరి చంద్రశేఖర్, రహీం, తిరివీధి ప్రసాద్, ఆత్మకూరు నాగరాజు, దేవరకొండ శ్రీను, గుండ్లపల్లి శివాజీ, ఖాదర్ బాషా, చవల రామకృష్ణ, హాజరత్, శివ, జనసేన నాయకులు పోబ్బా సాయి విఠల్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేమిరెడ్డి, ఇంటూరికి విజయోత్సవ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుడ్లూరు : జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిఠాపురంలో ఘనవిజయం సాధించిన సందర్భంగా కందుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున దేవళ్ళ భాస్కర్ రావు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలి ఉమ్మడి సభ నిర్వహించిన తాడేపల్లిగూడెం సభలో పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ " జగన్..... నిన్ను అధః పాతాళానికి తొక్కక పోతే నా పేరు పవన్ కల్యాణే కాదు నా పార్టీ జనసేనే కాదు అన్న వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా ఒక ప్రభం జనం లా సోకి రాయలసీమ చరిత్ర లో బలమైన సామాజిక వర్గాలను ఏకతాటిపైకి తెచ్చి మే 13 వ తేదీన ఓటు రూపంలో నిక్షిప్తం చేసి జూన్ 4 వ తేదీన వైకాపా పీచమణిచిన ఘనత చరిత్ర లో లిఖించబడ్డాడు. 2021 ఇప్పటం పార్టీ ఆవిర్భావ సభ లో వైకాపా వ్యతిరేక ఓటు చీలనివ్వను అన్న మాటకు కట్టుబడి ఆ తర్వాత జరిగిన అనేక రాజకీయ పరిణామాలు దృష్టిలో ఉంచుకుని ఎన్డీఏ కూటమి ఏర్పాటుకు అన్ని రకాలుగా తగ్గించుకొని హెచ్చించబడిన గొప్ప మనస్తత్వం తో రాష్ట్రంలో వైకాపా కి పవన్ కల్యాణ్ బై బై చెప్పారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం నారా చంద్రబాబు నాయుడు విజనరీ నరేంద్ర మోడీ శక్తి అవసరం అని భావించి రాష్ట్రంలో కూటమి ఏర్పాటుకు పవన్ కల్యాణ్ పడ్డ శ్రమ జూన్ 4 వ తేదీన అద్భుతంగా ఫలించింది. బూతుల మంత్రులు రాజధాని నిర్మాణం వదిలేసి మూడు రాజధానులు పేరుతో కాలయాపన చేయడం పోలవరం ప్రాజెక్టు ను పట్టించుకోకపోవడం రహదారి మరమ్మతులు గాలికి వదిలేయడం ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక పోవడం సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి నాసిరకం మద్యం అధిక ధరలకు విక్రయించి లక్షల కోట్లు దండుకోవడం స్త్రీల అక్రమ రవాణా మనుషులను చంపి డోర్ డెలివరీ చేయడం ఆడవారి పై జరిగిన అకృత్యాలకు భాధ్యత వహించకుండా తల్లి తండ్రుల పెంపకం పై నెపం వేయడం ఇలాంటి అనేక అంశాలను దృష్టిలో పెట్టుకొని కూటమి నాయకులు భాధ్యత గా ఉంటారనే ఉద్దేశం తో రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పు అమోఘమన్నారు. జనసేనలో ప్రతి జనసైనికులను పేరు పేరునా పలకరించడం నిజాయితీ గా పనిచేసే జనసేన వారిలో మనో ధైర్యం పెంచి జనసేన కు సమ ప్రాధాన్యం ఆన డం జనసేన వారిలో ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించడం నాగేశ్వరరావు గెలుపు కి తార్కాణం.సమస్యలు పరిష్కారం లో నీతి నిజాయితీ తో వ్యవహరించి చట్టం తన పని తాను చేసుకునే తీరునా ప్రజల పట్ల అంకితభావం తో పని చేస్తామన్నారు.

సిటీలో ఎగిరిన టీడీపీ జెండా.!

(మొదటి పేజీ తరువాయి)

ఓట్లతో విజయం సాధించడం జరిగిందన్నారు. మొత్తం ఓట్లు2 లక్షలా 39వేలు అనిఅందులో లక్షా72వేలఓట్లుపోల్అ య్యాయ న్నారు. అంటే42శాతంఓటింగ్పోలైందని.ఇది నెల్లూరు సిటీ చరిత్రలో ఇప్పటి వరకు లేదన్నారు. ఇంత భారీ విజయాన్ని అం దించిన నెల్లూరు సిటీ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిజేస్తున్నానని.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. నెల్లూరు సిటీలోని సమస్యలన్నింటిని పూర్తి చేస్తానన్నారు. అదే విధంగా 2014 నుంచి 2019 వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని...కొన్ని మిగిలిపోయాయని...వాటిని వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకుండా వదిలేసిందన్నారు. ఈ ఐదేళ్లలో ఒక్క వర్క్ కూడా పెండింగ్ లో లేకుండా పూర్తి చేస్తానన్నారు. జగన్ అరాచక పాలన కారణంగానే...ఈ ఎన్నికల్లో వైసీపీని ప్రజలు సింగిల్ డిజిట్కే పరిమితం చేశారన్నారు. గత ఐదేళ్లులో రాష్ట్రంలో పాలన సర్వనాశనం చేశాడన్నారు. టీడీపీ విజయానికి కార్యకర్తలు ఎంతో శ్రమించారన్నారు.అందుకోసమే కార్యకర్తలకు అండగా ఉండాలన్న ఉద్దేశంతోనే నా కుటుంబ సభ్యులంతా కలిసి ఏడాదికి వారి సంక్షేమానికి రూ. 10 కోట్లను ఖర్చు చేస్తున్నామన్నారు. నెల్లూరు నియోజకవర్గం 2014 నుంచి వైసీపీ కి కంచుకోటగా ఉండేది. 2014, 2019లో పోలుబోయిన అనీల్ కుమార్ వైసిపి పార్టీ తరపున విజయం సాధించారు. అయితే ఈ దశాబ్దం కాలంలో అభివృద్ధి కుంటుపడింది. 2014లో మంత్రి పదవి చేపట్టిన డాక్టర్ పొంగూరు నారాయణ వేలాది కోట్ల రూపాయలు నిధులతో నియోజవర్గం ముఖచిత్రం మారేలా అభివృద్ధి పనులు చేపట్టారు. 2024 ఎన్నికల ప్రచారంలో డాక్టర్ పొంగూరు నారాయణ ప్రతి నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ తన ఆలోచనలను ప్రజలతో పంచుకున్నారు. అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వినిపించారు. దీంతో నియోజకవర్గంలో ఏ డివిజన్లో ప్రచారానికి వెళ్లినా ఓటర్లు నారాయణ అభివృద్ధికి జేజేలు పలుకుతూ ఆయన వెంట నడిచారు. ఓ వైపు తెలుగుదేశం బలం.. మరో వైపు నారాయణ అభివృద్ధి మంత్రం వెరసి వైసిపి కోటను బద్దలు కొట్టేలా నారాయణ వైపు ఓటర్లు అధిక శాతం నిలబడ్డారని... అదే నారాయణ గెలుపునకు సోపానమని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనేతలంతా నారాయణ గెలుపును తమ గెలుపుగా భావించి.. వారి వర్గీయులు పూర్తి అండదండలు అందించారు. తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ కూటమిగా కలవడంతో నియోజవర్గంలో ఆ పార్టీ ఓటర్ల ఓట్లంతా మూకుమ్మడిగా నారాయణ వైపునిలబడ్డారని రాజకీయ పరిశీలకులు తెలియజేస్తున్నారు. డాక్టర్ పొంగూరు నారాయణకు 1998లో టీడీపీ అధినేతనారా చంద్రబాబుతో పరిచయంరాజకీయాల వైపు తిప్పింది.తొలుత టీడీపీ సర్వే విభాగానికి తన మేధోశక్తిని వినియోగించిన నారాయణ క్రమంగా క్రియాశీల రాజకీయాల వైపు అడుగులు వేశారు. 2004 నుంచి 2014 వరకు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయిన టీడీపీ వెన్నంటి ఆయన చేసిన సేవలు కొద్ది మందికే తెలుసు. అయితే కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలవడంతో పాటు ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే నారాయణ తపన, పట్టుదల చూసి ఆయన్ని చంద్రబాబు కూడా ఎంతగానో ప్రోత్సహించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి రావడంతో చంద్రబాబు తన మంత్రివర్గంలో డాక్టర్ నారాయణకు స్థానం కల్పించారు. కొత్త రాష్ట్రం అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో కూడా నారాయణకు భాగస్వామ్యం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖలతో పాటు నూతన రాజధాని అమరావతి నిర్మాణంలోనూ నారాయణ కీలక పాత్ర పోషించారు.1994లోజరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు నియోజకవర్గం నుంచి తాళ్లపాక రమేష్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించి ఆ పార్టీ ఆవిర్భావ అనంతరం రెండవ విజయాన్ని నమోదు చేశారు. అనంతరం నియోజకవర్గాల విభజన జరిగింది. ఈ క్రమంలో మూడు దశాబ్ద కాలాల తర్వాత నెల్లూరు నగర నియోజకవర్గం నుంచి తొలిసారిగా తెలుగుదేశం పార్టీ నుంచి డాక్టర్ పొంగూరు నారాయణ విజయకేతనం ఎగుర వేశారు. నియోజకవర్గ ప్రజలంతా నారాయణ వైపే మొగ్గు చూపారు. డాక్టర్ పొంగూరు నారాయణ అభివృద్ధి మంత్రానికి ఆకర్షితులై పలువురు నేతలు తండోపతండాలుగా వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. దీనికి తోడు వైసీపీలో పొరపచ్చాలు కూడా నారాయణకి లాభించాయి. ఫలితంగా నెల్లూరు సిటీ శాసన సభ్యులుగా డాక్టర్ పొంగూరు నారాయణ విజయం సుసాధ్యమైంది.

ఆనందోత్సవాల్లో నెల్లూరు నగర ప్రజలు, పార్టీల శ్రేణులు

నెల్లూరు నగర శాసనసభ్యులుగా డాక్టర్ పొంగూరు నారాయణ 72,489 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడంతో నగర ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులతో పాటు రాష్ట్రంలోని అభిమానులంతా ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. తమ నేత నారాయణ గెలుపు తోనే రాష్ట్రంతో పాటు నెల్లూరు నగరం అభివృద్ధి చెందుతుందని వారంతా ఆశాభావం వ్యక్తం చేశారు.

నా గెలుపు ప్రజాసేవకే అంకితం

(మొదటి పేజీ తరువాయి)

తెలియదు ఎన్నికల్లోగెలుపుకోసమని అడ్డదారులు తొక్కారు కుట్రలు కుతంత్రాలు నాకు తెలియదువైసిపి నుంచే బయటకు వచ్చిన తర్వాత ఎన్నో ఇబ్బందులు పడ్డానుజగన్ తోనే పోరాటం చేశాను పిపీలతో పోరాటం చేయడం చాలా సులభంప్రజల అండ ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించాఎన్నికల్లో టిడిపి నేతలు అంతా పాలు నీళ్లలా కలిసిపనిచేశారు. బిజెపి,జనసేన నాయకులు కూడాఎన్నికల్లో బాగా సహకరించారువామపక్షాల భావజాలం కలిగిన వారుకూడానాకు మద్దతు ఇచ్చారు.

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ఏడు మంది వైసీపీ నేతలు నాకు సహకరించారువారికి నా కృతజ్ఞతలునాకు చేసిన సహాయాన్ని గుర్తుంచుకుంటాఎట్టి పరిస్థితుల్లోనూ. వేధింపులు.కక్ష సాధింపులకు దిగవద్దని మా పార్టీ నాయకులను కోరుతున్నా నానిర్ణయాన్ని అలుసుగా తీసుకోవద్దని వైసిపినాయకులను కోరారు.

డ్రగ్స్, సిలికా,మైన్స్,క్రికెట్ బెట్టింగ్స్.. పేకాట..లాంటి ఎన్నో అక్రమాలకు వైసిపినాయకులు పాల్పడ్డారు.ఇప్పటికైనా మారి వాటికి స్వస్తి పలకాలన్నారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడటం. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగ్స్ పెట్టేవారిని సహించమని శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు.

సర్వేపల్లి ఎంఎల్ఏ సోమిరెడ్డిని కలిసిన రాపూరు నేత దందోలు

విశాలాంధ్ర - రాపూరు : మాజీ మంత్రి,సర్వేపల్లి ఎంఎల్ఏ చంద్ర మోహన్ రెడ్డిని తెలుగు దేశం పార్టీ రాపూరు మండల అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి కలసి అభినందనలు తెలిపారు. కుటుంబ సబ్యులు,రాపూరు స్థానికులతో కలిసి మంత్రిపై విజయ దుందుభి సాధించిన చంద్రమోహన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసిశాలువాతో పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

మనుబోలు మండల ప్రజానీకానికి కృతజ్ఞతలు. కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు : మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి విజయం కోసం అహర్నిశలు శ్రమించిన మనుబోలు మండల ప్రజలకు, అలు పెరుగని పోరాటం చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు నాయ కులకు ,మహిళలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు. గతంలో ఎన్నడు లేని విధంగా సోమిరెడ్డిని ఆదరించి అసెంబ్లీకి పంపేందుకు చేయి చేయి కలిపిన ప్రజలందరిని తెలుగు దేశం పార్టీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని తెలియజేయడానికి సంతోషపడుతున్నాను. మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ పరిష్కారం దిశగా తెలుగుదేశం అడుగులు వేస్తుందని హామీ ఇస్తున్నాను. కక్ష సాధింపులు పక్కనపెట్టి అభివృద్ధి సంక్షేమం వైపు అడుగులు వేస్తామని తెల్పుతున్నాం. సర్వేపల్లి శాసనసభ్యులు గా ఎంపికైన సోమిరెడ్డి విజయానికి ప్రత్యక్షంగాను పరోక్షంగాను దోహదపడిన ప్రతి నాయకుడు, కార్యకర్త ,మహిళలకు కార్మి కులకు ,రైతులకు, ఉద్యోగులకు,యువతకు,వృద్ధులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

కాకర్ల సురేష్‌ను కలిసిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర- కొండాపురం: ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ గెలవటం చాలా సంతోషం గా ఉందని టిడిపి మాజీ మండల తెలుగు యువత అధ్యక్షుడు జాగలమూడి శ్రీనివాసులు అన్నారు అలాగే రాష్ట్రము లో కూడా కూటమికి 164 సిట్లల్లో ఇంత భారీ మెజారిటీ తోటి గెలిచి ప్రభుత్వాన్ని నెల కొల్పబోతున్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతున్నందుకు చాలా సంతోషం గా వుంది.. రాష్ట్ర ప్రజలు ఒక అరాచక పాలనని అంతం అందొంచి ఒక మంచి పాలనను తెచుకొన్నారు.. అలాగే కాకర్ల సురేష్ గెలుపు తథ్యం అని మొదటి కాడి నుంచి గెలుస్తున్నారు చెపూనే వున్నాము చెప్పినట్లే సురేష్ గెలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారుఇక నుంచి కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి పదం లో పరుగులు పెడుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ నాయకులు ఐతా నారాయణ, మాజీ సర్పంచ్ మంచాల ఏడు కొండలు, పోలినేని మాల్యాద్రి, పాటిబండ్ల వేణు,ఒంగోలు శేషగిరి,కోటేశ్వర రావు, ఐతా వెంకటేష్, యువ నాయకులు ప్రసాద్, వాసు పాల్గొన్నారు

నేడు రాపూరులో టీడీపీ నేతల సమావేశం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండల తెలుగు దేశం పార్టీ ప్రము ఖులు పెంచలకోన దేవస్థానం పాలకవర్గ మాజీ చైర్మన్ చెన్ను తిరి పాల్ రెడ్డి, యువనాయకుడు చెన్ను అశోక్ రెడ్డి తెలియజెస్తూ రాపూరు మండల తెలుగు దేశంపార్టీ నాయకులు, ఎంపి టిసిలు,సర్పంచ్ లు గురు వారం రాపూరు ఎంపీపీ కార్యాలయానికి ఉదయం 10 గంట లకు రావలసి నదిగా కోరుచున్నామని చెన్ను తిరు పాల్ రెడ్డి తెలియజేసారు.

సోమిరెడ్డి అడ్డాగా మారిన సర్వేపల్లి

జోష్లో టిడిపి క్యాడర్ కొనసాగుతున్న సంబరాలు

విశాలాంధ్ర-మనుబోలు:సర్వేపల్లి నియోజకవర్గం సోమిరెడ్డి అడ్డాగా మారింది టిడిపి నాయకులు కార్యకర్తలు కేటరంతా జోష్లో మునిగి తేలుతుంది. సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. కాకానిపై సోమిరెడ్డి గెలవడంతో టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనందో త్సవాలు అంబరాన్ని అంటాయి. ముఖ్యంగా మనుబోలు మండలంలో వాడ వాడలా సంబరాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎ గ్రామానికి వెళ్లిన సోమిరెడ్డి జిందాబాద్ సోమిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తున్నారు. 20 సంవత్సరాల తర్వాత సోమిరెడ్డి గెలుపు టిడిపి కేడర్లో ఉత్సాహాన్ని దొరుకుతుంది. అంతేకాకుండా మనుబోలు మండలంలో బండేపల్లి కొండూరు సత్రం కొమ్మల పాడి ,కాగితాలపూరు, వెంకన్నపాలెం, వీరంపల్లి, మడమనూరు అన్ని గ్రామాల నాయకులు నెల్లూరు వేదయపాలెంలోని సోమిరెడ్డి నివాసంలో ఆయనను కలిసి 30 నిమిషాలు వాళ్ళతో సత్కరించి శు భాకాంక్షలు తెలుపుతున్నారు. దీంతో సోమిరెడ్డి నివాసం కిక్కిరిసి పోయింది అంతేకాకుండా మండల కేంద్రమైన మనుబోలులో 1000 ఓట్ల మెజార్టీ టిడిపి సాధించడంతో టిడిపి జనసేన యువత ఉత్సాహంతో ఊరకలేస్తుంది. మనుబోలు గ్రామంలో మంగళవారం రాత్రి సోమిరెడ్డి సానుకూలంగా నినాదాలు చేస్తూ పూజలు ర్యాలీ చేశారు. అనంతరం ముద్దుమూడి మాజీ సర్పంచ్ తాటిపర్తి రంగయ్య, తాడిపర్తి రమణయ్య ముద్దిమూడి యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. సర్వేపల్లి గడ్డ సోమిరెడ్డి అడ్డాగా మారిందని టిడిపి నాయకులు తెలిపారు.

ఎమ్మెల్యే రామకృష్ణకు దందోలు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - రాపూరు : వెంకటగిరి ఎమ్మెల్యే గా మూడవసారి అఖండ మెజారిటీ తో విజయం సాధించిన కురుగొండ్ల రామకృష్ణ ను రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి,మండల నాయకు లు,కార్యకర్తలతో బుధవారం వేంకటగిరిలోని ఎమ్మెల్యే కురుగొండ్ల నివా సంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి, బొకే అం దజేసి శుభాకాంక్షలు తెలియజేసారు వీరితో పాటు రాపూరు పట్టణఅధ్య క్షులు ఏదోటి కోటీశ్వరనాయుడు, బొమ్మి రెడ్డి రవీంద్రారెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు చిల్లుపూరు రమణమ్మ,మండల ఎస్సి సెల్ కార్యదర్శి చింత గుంట రాజా,సిరి పురం రాజా,మండల నాయకులు, కార్యకర్తలు కురు గొండ్లకు శుభాకాం క్షలు తెలియజేసారు.

కురుగొండ్లకు శుభాకాంక్షలు తెలిపిన ముస్లీం మైనారిటీనేత చాన్ బాషా

విశాలాంధ్ర - రాపూరు : వేంకటగిరి నియోజక వర్గ ఎంఎల్ఏగా విజయం సాదించిన కురుగొండ్ల రామకృష్ణను రాపూరు మండల ముస్లిం మైనారాటీ నాయకులు (స్వీట్) చాన్ బాషా మైనారిటీ నాయకులతో కలిసి శుభాకాం క్షలు తెలిపారు. బుదవారం నియోజక వర్గంలోని అన్ని మండలాల నాయ కులు, కార్య కర్తలు ఆత్మీయులు జనసందోహంతో ఆయన నివాసంలో శు భాకాంక్షలతో, అభినందనలతో అభిమానుల సందడి చేశారు. ఎంఎల్ఏ కురుగొండ్ల నివాసంలో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజెసి శు భాకాంక్షలు తెలియజేసారు. వీరితో పాటు రాపూరు స్థానిక, మండల నాయ కులు కార్యకర్తలు కురుగొండ్లకు శుభాకాంక్షలు తెలియజేసారు.

ఎన్డీఏ కూటమికి విజయం..ప్రజలకు వందనం:బీజేపీ నేత బోలా శీను



విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల పరిధిలోని కాగితాలపూరులో తన నివాసం వద్ద బుధ వారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు అపూర్వ విజయం అందించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులకు ధన్య వాదాలు తెలుపుతున్నానని చెప్పారు. ఘన విజయం సాధించినందుకు గాను చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తోపాటు తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. ఏపీ సర్వతోముఖాభివృద్ధితోపాటు రానున్న రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేందుకు కృషి చేస్తామని పేర్కొంటూ వరుసగా మూడోసారి ఎన్డీఏ కూటమిపై దేశ ప్రజలు విశ్వాసాన్ని ఉంచారని.. ఇదో చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ప్రజల అభిమానానికి ధన్యవాదాలు తెలిపిన వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు గడిచిన దశాబ్ది కాలంగా చేస్తున్న మంచి పనులను కొనసాగిస్తామన్నారు. ఈ విజయానికి కృషి చేసిన కార్యకర్తలందరికీ నమస్కరిస్తున్నానని అన్నారు.అద్భుత విజయాన్ని అందించారని పేర్కొన్నారు. తమ సుపరిపాలనకు ఇది అఖండ విజయమన్నారు.

కురుగొండ్లను కలిసేందుకు వెళ్లిన రాపూరు టిడిపి నేతలు

విశాలాంధ్ర - రాపూరు : వేంకటగిరి నియోజకవర్గ ఎన్డీయే కూటమి టిడిపి కురుగొండ్ల రామకృష్ణ ఘన విజయం సాధించడంతో రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి ప్రత్యక్ష నేతృత్వం లో రాపూరు పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటీశ్వరనాయుడు అద్వార్యాన మండల ఉపాద్యక్షులు ఖాజామో హదిన్, మండల మహిళా అధ్యక్షు రాలు చిల్లుపూరు రమణమ్మ,బి సి సేల్ ఉపాధ్యక్షుడు సంకల పావయ్య ఎస్ సి సేల్ కార్యదర్శి చింత గుంట రాజా,గిలక పాడు శ్రీనివాసరెడ్డి, తేగ చర్ల సాంబ శివారెడ్డి,మండల నాయ కులు,గ్రామనాయకులు,కార్యకర్తలు, ఆత్మీ యులు, శ్రేయోభిలాషులు, ఘనవిజయం సాధించిన కురుగొండ్ల రామకృష్ణ ను కలిసేందుకు రాపూరు నుండి వివిధ వాహనాల్లో కురుగొండ్ల నివా సంలో కలిసేందుకు వేంకట గిరికి టీడీపీ నేతలు బయలుదేరారు.

ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు అభినందనలు

విశాలాంధ్ర - రాపూరు : వెంకటగిరి ఎమ్మెల్యేగా మూడవసారి అఖండ మెజారిటీతో విజయం సాధించిన కురుగొండ్ల రామకృష్ణ కి ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,యువ నాయకులు చెన్నుఅశోక్ రెడ్డి బుధవారం వేంకటగిరిలోని ఎమ్మెల్యే కురు గొండ్ల నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలశారు. శాలువా కప్పి, బొకే అందజేసి అభినందనలు తెలిపారు. వీరి తో పాటు మాజీ సొసైటీ చైర్మన్ చెన్ను భాస్కర్ రెడ్డి,చెన్ను దశరద రామి రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చిగు రుపాటి ప్రసన్న,మండల ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ గంగి శెట్టి వేంకటేశ్వర్లు,తిరుపతి పార్లమెంట్ టిడిపి జిల్లా మైనారిటి ఉపాధ్యా క్షులు ముక్తార్,మండల నాయకులు నల్లవ డ్ల వెంకటరమణ రెడ్డి, మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి,బొమ్మిరెడ్డి రవీం ద్రారెడ్డి,రాపూరు పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ గజరా వేణు గోపాల్,స్వీట్ చాంద్ బాషా పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు కురుగొండ్లకు అభినందనలు తెలియజేసారు.

గూడూరు ఎంఎల్ఏ సునీల్‌కు అభినందనలు

విశాలాంధ్ర- రాపూరు : గూడూరు ఎంఎల్ ఏగా ఘనవిజయం సాధిం చిన పాశం సునీల్ కుమార్‌ను రాపూరు స్థానికులు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యనిర్వహక కార్యదర్శి పచ్చిగళ్ళ రత్నం రాపూరు టిడిపి మండల నాయకులతో పాశం. సునీల్ నివాసంలో శాలువా పుష్పగుచ్చం అందజెసి అభినందనలు తెలియజేసారు.

పవన్ విజయంపై జనసేన సంబరాలు

విశాలాంధ్ర- ముత్తుకూరు : పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయం సాధించడంతో మండల కేంద్రంలోని జనసేన కార్యాలయంలో బుధవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన సర్వేపల్లి నియోజకవర్గ కన్వీనర్ సురేష్ నాయుడు కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాజకీయ పార్టీ పోటీ చేసిన అన్ని సీట్లు గెలిచిన దాఖలా లేవని, అయితే తమ అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్లు సీట్లను గెలుపొందడం జరిగిందన్నారు. జనసేనకు, వీర మహిళలు తమ అధినేత పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగానే రాష్ట్రంలో ప్రతి చోట కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిలిచి ప్రచారంలో వెన్నుంటి నిర్వహించారన్నారు. అందరి సమస్య కృషితోనే ఈ విజయం సాధించడం జరిగిందని తెలిపారు. అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతంలోని కాలుష్యంపై తప్పనిసరిగా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తేమన్నారు. అలాగే కృష్ణపట్నం పోర్టులో ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాల కొరకు కూడా తాము పోరాటం చేస్తామన్నారు. యువతకు ఉపాధి కల్పించడంలో తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. జనసేన నియోజకవర్గ వీర మహిళ గంగాభవాని,మండల్ నాయ కులు రహీం, పల్లాల శ్రీను జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ ఉపకార వేతనానికి విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - కొండాపురం: కొండాపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి వేములపాటి వెంకట సూర్య ప్రణీత్ జాతీయ ఉపకార వేతన పరీక్ష -ఎన్ఎంఎంఎస్‌లో సత్తా చాటి ఉపకార వేతనానికి ఎంపికయ్యాడు. 8వ తరగతి చదువుతున్న ఈ విద్యార్థి గత ఏడాది డిసెంబర్ 3న జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షకు హాజరయ్యారు.పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ప్రణీత్ 97 మార్కులు సాధించి ఉపకార వేతనానికి ఎంపికయ్యాడు. ఈ విద్యార్థికి ఏడాదికి రూ.12,000 చొప్పున నాలుగేళ్ల పాటు ఉపకార వేతనం అందనుంది. ఉన్నత చదువులు చదవడానికి ఉపకార వేతనం ఎంతో ఉపకరించనుంది. ఈ విద్యార్థిని ప్రిన్సిపల్ ఖాదర్ బాషా మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

కోడి పందెం రాయుళ్లు అరెస్టు..నగదు, కోళ్లు స్వాధీనం

విశాలాంధ్ర- ఓలేటివారిపాలెం : ఓలేటివారి పాలెం మండలంలో బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో కూని పాలెం జంక్షన్‌కు దగ్గర్లో గల పొలాల్లో కొంతమంది వ్యక్తులు కోడిపందాలు ఆడుతున్నారు. వలేటివారిపాలెం ఎస్సై బాలు మహేంద్ర నాయక్గారికి రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బందితో వెళ్లారు. 7 మందిని, 3 కోళ్లు, రూ.58, 760 నగదు ముద్దాయిల వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు.

మన్నెమాల లీలావతమ్మ మృతి..నేడు అంత్యక్రియలు

విశాలాంధ్ర -మనుబోలు:మనుబోలు మండంలం పిడూరు గ్రామ మాజీ సర్పంచి మన్నెమాల సాయి మోహన్ రెడ్డి చిన్నాన్న మన్నెమాల వెంకటస్వామి రెడ్డి సతీమణి మన్నెమాల లీలావతమ్మ అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మరణించారు.ఈ సందర్భంగా గురువారం 06,06,24 ఉదయం 9.30.నిమిషాలు కు పిడూరు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించబడును .కావున అందరికీ తెలియచేశారు.

ఉదయగిరిలో కాకర్లకు 50.54 శాతం ఓట్లు

ఉదయగిరి మొత్తం ఓట్లు 2,00,892 - కాకర్ల సురేష్‌కు 1,01,537

విశాలాంధ్ర - కొండాపురం : జూన్ 4న జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం పార్టీ 45.6 శాతం ఓట్లతో135 స్థానాలను గెలుచుకుంది. ఉదయగిరి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన కాకర్ల సురేష్ 50.54 శాతం ఓట్లను గెలుచుకోవడం విశేషం. ఉదయగిరి అసెంబ్లీ స్థానానికి పోస్టల్ ఓట్లతో కలిపి మొత్తం 2,00,892 లెక్క తేల్చారు. అందులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ కు 99,727 ఈవీఎం ఓట్లు, 1810 పోస్టల్ ఓట్లు కలిపి 50.54 శాతంతో 1,01,537 ఓట్లు లభించాయి. సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డికి 90,983 ఈవీఎం ఓట్లు, 933 పోస్టల్ ఓట్లు కలిపి 45.75 శాతంతో 91,916 ఓట్లు లభించాయి. దీంతో తెదేపా అభ్యర్థి సురేష్ 9,621 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. పోటీలో నిలిచిన మిగిలిన 13 మంది అభ్యర్థులు డిపాజిట్ కోల్పోయారు.

ఉదయగిరిలో 13 మందికి డిపాజిట్లు గల్లంతు - నోటాకు 2072 ఓట్లు

ఉదయగిరి నియోజకవర్గానికి మే 13న జరిగిన శాసనసభ ఎన్నికలలో 15 మంది అభ్యర్థులు పోటీ చేశారు. జూన్ 4న జరిగిన ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మినహా మిగిలిన 13 మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడం విశేషం. తెదేపా అభ్యర్థి కాకర్ల సురేష్ కు 1,01,537 , వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డికి 91,916 , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డికి 2512, బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి పుష్పాంజలికి 978, స్వతంత్ర అభ్యర్థి వింజం శ్రీకాంత్ 405, పిరమిడ్ పార్టీ అభ్యర్థి వెంకటేశ్వర్లకు 340, స్వతంత్ర అభ్యర్థి సాంబయ్యకు 324, స్వతంత్ర అభ్యర్థి లెక్కల కొండయ్యకు 170, స్వతంత్ర అభ్యర్థి రమేష్ కు 149, స్వతంత్ర అభ్యర్థి కృష్ణ కుమార్ రెడ్డికి 90, స్వతంత్ర అభ్యర్థి సుబ్బారెడ్డి కి 88, స్వతంత్ర అభ్యర్థి వెంకటరమణారెడ్డికి 88, స్వతంత్ర అభ్యర్థి వేణుగోపాల్ కు 82, రాడికల్ పార్టీ అభ్యర్థి మనోహర్ కు 78, స్వతంత్ర అభ్యర్థి నరసింహారెడ్డి కు 63, నోటాకు 2072 ఓట్లు లభించాయి.

భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐఈఆర్పీ కె ఉదయలక్ష్మీ కోరారు. రానున్న విద్యాసంవత్సరంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు భవిత కేంద్రాల్లో ప్రవేశాలు కల్పించేందుకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మండలంలో సర్వేని నిర్వహిస్తున్నట్లు బుధవారం ఆమె తెలిపారు. సమగ్ర శిక్ష ఏపిసి ఉషారాణి ఆదేశాల మేరకు జూన్ 9వ తేదీ వరకు మండలాన్ని రెండు క్లస్టర్లుగా విభజించి సహిత విద్య రిసోర్స్ పర్సన్స్ ద్వారా సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. 21 రకాల ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు, నమోదు పూర్తయిన తరువాత వివరాలన్నింటినీ నిర్ణీత ప్రొఫార్మాలో ఎంఈవోల ధ్రువీకరణతో సమగ్ర శిక్ష కార్యాలయానికి పంపుతామన్నారు. అలాగే గుర్తించిన చిన్నారుల వివరాలను నమోదు చేసుకొని భవిత కేంద్రంలో చేర్పిస్తామన్నారు. ఈ కేంద్రంలో చేరిన విద్యార్థులకు వారి మానసిక అవసరాలను బట్టి బోధనా అభ్యసన సామగ్రి, ఉపకరణాలు ద్వారా విద్య అందిస్తామని తెలిపారు. ఫిజియోథెరపి సేవలు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. సదరం ధృవపత్రాలకు నమోదు, ఆరోగ్య బీమా లభిస్తుందన్నారు. పాఠశాలకు రాలేని వారికి ఇంటి వద్దే ప్రతి శనివారం హెూం బేస్డ్ విద్యాబోధన చేస్తామన్నారు.

వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డిని కలిసిన ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్లు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నారాయణ విద్యాసంస్థలజనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని పలు ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డిని ఘనంగా సత్కరించి సన్మానించారు. జిల్లాలోని ప్రైవేట్ స్కూల్స్ స్థితిగతులు తదితరాంశాలపై వేమి రెడ్డితో చర్చించారుసార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు నగరం నుండి పోటీ చేసిన డాక్టర్ పొంగూరు నారాయణ భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. శిల్ప స్కూల్ అధినేత మల్లికార్జున్ రెడ్డి, అజంతా స్కూల్ , అధినేతవెంకటేశ్వర రెడ్డి,కేబీఆర్ స్కూల్అధినేతభాస్కరరెడ్డి,విద్యోదయ స్కూల్ అధినేత వెంకటాద్రి తదితరులు వేమిరెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

సురక్షిత పర్యావరణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర - రాపూరు : ప్రపంచపర్యావరణ దినోత్సవం సందర్భంగా సురక్షిత పర్యావరణంతోనే మానవాళి మనుగడ అని రాపూరు అటవీశాఖ రేంజి అధికారి పందిళ్లరవీంద్రాబాబు తెలియ జేసారు.రాపూరు అటవీ శాఖ కార్యాలయంలో ప్రపంచ పర్యా వరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు.అనంతరం పర్యవణం పై సిబ్బందితో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సచివాల య ఆవరణంలో సిబ్బందితో కలసి రేంజి అధికారి రవీంద్రా బాబు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా రవీంద్ర బాబు మాట్లాడుతూ మొక్క లు నాటడం, అడవులను పెంచడం, సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహించాలన్నారు.పర్యావరణంపై పిల్లలకు అవగాహన కలగజేయాలని, పర్యావరణ హిత పరిశ్రమలు ఏర్పా టు చేయాలన్నారు. అనంతరం అటవీశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే అనేక రకాల జీవజాతులు అంతరిం చిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాపూరు రేంజి పరిధిలోని డీఆర్వోలు,సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెట్ల పెంపకంపై అవగాహన

విశాలాంధ్ర - రాపూరు : రాపూరులోని గ్రంథాల యంలో విద్యార్దులకు వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించు కొని కార్యక్రమాన్ని నిర్వహించారు. చెట్లను పెంచండి ప్రగతిని కాపాడండి అనే నినాదంతో విద్యార్థులకు చెట్లు వల్ల కలిగే అనేక లాభాలపై అవగాహన కల్పించారు. అనంతరం చిత్రలేఖన పోటీలు ఆటల పోటీలు పెట్టి గెలుపొందిన విద్యార్థులకు చివరి రోజు బహుమతులు అందజేసినట్లు గ్రంథాలయ అధికా రిని జే ధనమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా బం డేపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యుడు జి పెంచలనరసింహంవిద్యా ర్థులకు గ్రంథాలయం వల్ల అనేక లాభాలు ఉన్నాయని ప్రతిరోజు విద్యార్థులు కొంత సమయం గ్రంధా లయానికి కేటాయించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు కే. వెంకటేశ్వర్లు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా - బుర్రా

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ రావు మాట్లాడుతూ 90 వేల మంది ప్రజలు తన పక్షాన ఉన్నారు అని తాను ఇక్కడే ఇల్లు కట్టుకొని ఉంటాను కార్యకర్తల కు అందుబాటులో ఉండి సహకరిస్తాను అని తెలిపారు.మహీధర్ రెడ్డి తనకు చేశారో చెయ్యలేదో ఆయన అంతరాత్మకే తెలియాలి, ఆ దేవునికే తెలియాలి.అని తెలుగుదేశం పార్టీ వాళ్లు ఏ చర్యలకు పాల్పడినా ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉండి కార్యకర్తలు సంయమనం పాటించాలని తాను ప్రతిపక్షంలో నుంచే పుట్టాను. రాబోవు ఐదేళ్లు కార్యకర్తలకు అందుబాటులో ఉండి కష్టపడే పని చేస్తాను.అని తెలిపారు.చివరగాఇంటూరి నాగేశ్వరరావుకి, ఎన్డీఏ కూటమికి శుభాకాంక్షలు తెలిపారు.